# కలకంఠి

రాచకొండ విశ్వనాథశాస్త్రి

అష్టహాయంగా, జాలిగా కు గిపోతాయి, అదృష్టం బావుండకపోతే ఉత్తరించుకుపోతా, ఇంపుగా ఫలుకుతాయి, వ్యంగా పాడతాయి, సొంపుగా కల్లలాడతాయి, పూలమాలల్లో కావిలించుకు పోతాయి, ముత్యాల హారాల్లో ముడి వేసుకు పోతాయి, పచ్చటి వుస్తెల త కృతో బంధించుకు పోతాయి —

చిత్రమైన పన్లు చాలా చేయి మానవ కంఠాలు.

ఏకంఠం ఎలా పిల్చినా లుకుతాడు సూర్యనారాయణ, సూన్నారాయణ, సూరీ, ఒరే సూర్యం, నాయనా సూరిబాబ్బూ- ఎ గా పిల్చినా ఓ యంటాడు. అతని పేర్లో పెద్ద వి షం ఏంలేదు. మంచితనం అంతా మనిషిలో ఉం . మనిషికి అందం ఉంది, ఆరోగ్యం, మంచి కవై రెండేళ్ళ వయసుంది. ఉన్న లోటంతా ఏ టంటే, పెద్ద చెప్పుకోదగ్గ చదువేంలేదు. ఆస్తిచూ నాలుగెకరాల మెట్టా, ఎకరా పల్లంమ్మాత్రం ఉంది. తండ్రి ఎప్ప ణ్ణించో లేడు. తల్లిస్చూస్తే జబ్బుతో మంచంపట్టేసి ఉంది. కొంపచూస్తే కూలిపోతూవుం ఇంటినిండా ఐదుగురు అప్పచెల్లెళ్ళున్నారు. మరి ఇంటి బాధ్యతంతా సూరిబాబుమీదే ఉంది.

కనీసం పెద్దక్కకైనా పెళ్ చేసేస్తే బరువులో కొంత బరువైనా తీరుతుందని అనుకుంటాడు సూరిబాబు. ఆ పెళ్ళి చెయ్యడమే ప్ర తానికి అతని జీవితాశయం. తన పెళ్ళి? తన భవిష త్తు? తనమాట అతనికవేం అక్కర్లేదు. అతనికి చి చిన్న సరదాలుకూడా ఏమీ లేవు. ఎప్పుడైనా సీమాకి వెళ్ళాలనిమాత్రం అతనికి సరదా వేస్తూం ంది.

సూరిబాబుకి చాలా సంగతు తెలీవు. సినిమాకీ, జీవితానికీ సంబంధం వుండొ చ్చనని అతనికి తెలీదు. సినిమా తన జీవితంలో ప్రవేశిస్తుందని కూడా అతనెన్నడూ ఊహించలేద రెండుమైళ్ళు బస్తీకి నడవడం, పట్టుపట్టి టిక్కట్టు తెచ్చుకోవడం హాల్లో మూడుగంటలు అన్నీ మర్చిపో యి కూర్చోడం ఇంటికొచ్చేక ఇద్దరక్కలచేత తిట్ల తినడం — సినిమా అంటే అంతే అర్థం అ నికి. కనీసం అంమిలో అయినా అతనికి సుఖం కు ర్లేదు. 'ఇంట్లో ఇంతమందివిం చస్తూంటే నువ్వు షో ంగి వెధవలా సినిమాలం తిరుగుతావా ?' అంటుంది పెద్దక్క. అందుచేత ఎప్పుడోగాని సినీమాకైనా వెళ్ళడు సూరిబాబు. సంబరంరోజున జ్వరం వచ్చినట్టుంది జీవితం అతనికి.

ఇంతలో బిలాస్పూర్లో నలభయ్యేళ్ళ వయస్సుగల ఓ ం డమనిషి అకస్మాత్తుగా చనిపోయింది. ఆమె పెనిమిటి మరో ఆడమనిషికోసం వెతుకుతూ బస్తీ వచ్చేడని సూరిబాబుకి తెలిసింది. తన పెద్దక్క ఓ పెళ్ళికూతురుందని అతన్తో చెప్పడానికి సూరిబాబు బస్తీకి వెళ్ళేడు. ఆ రెండోపెళ్ళివాడితో అన్ని విషయాలూ మాట్లాడినమీదట అతను పెద్దక్కని చూడ్డానికి ఆ మర్నాడు వస్తానన్నాడు. అతనిలా వాగ్దానం చెయ్యడంతో సూరిబాబుకి జ్వరం కొంత తగ్గినట్లనిపించి కొంత హుషారొచ్చింది. పెళ్ళికొడుకు పిల్లని చూడ్డానికి వస్తానన్నాడు కాబట్టి తను సినిమాకి వెళ్ళినా ఫరవాలేదనుకున్నాడు. ఆ మంచిలో ఈ చెడ్డ తుడుచుకు పోతుంది. కాబట్టి ఫరవాలేదు.

సినిమాహాల్లో కూర్చొని సూరిబాబు చాలా ఆశ్చర్యపోయేడు.

అదేదో హిందీబొమ్మ. అందులో తమ పక్కింటి కమలే! అందులో హీరోయిను అచ్చు తమ పక్కింటి కమల్లాగే ఉంది. ఆ నవ్వినప్పుడు మరీ కమల్లాగే ఉంది. పాట పాడినప్పుడు ఇంకా



మరీవుంది కమల్లాగ, అహాయ్! చాలా గమత్తుగా వుందే!

సూరిబాబుకి అందుగురించి ఏంచెయ్యాలో తోచలేదు "ఏవండేవండీ! ఆ హీరోయిను మా కమల్లాఉంది స్మండీ. మీరు చూళ్ళేదుకాని మా కమల అచ్చు అలాగే వుంటుంది!" అని హాల్లో ఎవరితోనైనా చెబ్దామా అన్నంత ఆత్రత కలిగిందతనికి. చుట్టూ అంతాకూడా ఎవరి సినిమాచూపులో వారున్నారు. సూరిబాబుకి ఏదో ఒకటి చెయ్యాలనిపించిందేగాని ఏం చెయ్యడానికీ తోచలేదు. అంతలో కథలో క్లైమాక్స్కి జవాబుగా హాల్లో అంతా చప్పట్లు కొట్టేరు. పడపడమని సూరిబాబుకూడా చప్పట్లు కొట్టేశాడు, చాలా హాయిగా నవ్వేసేడు. అతన్లో ఏదో ఆనందం ఆవేశంపుట్టి లేచి సుళ్ళు తిరిగి చెలరేగాయి. అతను చాలా హుషార్గా నవ్వుకున్నాడు.

"అక్కా, ఒసే పెద్దక్కా! ఇందాట్లా సినీమాలో హీరోయిన్! ఎవర్తో బెంగాలీదిట! అచ్చు మన కమల్లావుందే! మన కమలే కమల అదేఅది!" అనే శుభవార్త ప్రకటించేడు సూరిబాబు ఆ రాత్రి యింటికి వెళ్ళి వెళ్ళగానే.

ఆ కబురుకి ఎలా నిల్చున్న పెద్దక్క అలా నిలబడిపోయింది. చిన్నక్క ఎక్కడున్నదక్కడ స్తంభించి పోయింది. పెద్చెల్లి నిశ్చేష్టురాలై పోయింది. పడుకోబోతున్న చిన్చెల్లి పడకమీంచి లేచి పోయింది. అన్నయ్య కమల్ని సినీమాకి తీసుకు వెళ్ళేడనుకుని తనని తీసుకు వెళ్ళనందుకు దుఃఖపడింది కడసారిది.

దొరికిపోయిన దొంగలా వుండిపోయేడు సూరిబాబు. ఒక క్షణం ఒక యుగం. మరోక్షణం మరోయుగం....

"ఎప్పణ్ణించిరా ఆడి సీక్రు-"మన కమల మన కమల!!"—మన కమలయింది?" అని కొంత సేపయేక ప్రశ్నించింది పెద్దక్క.

"కొరకంచులా మొహం అదీను! సినీమా స్టార్లా కనిపిస్తూందేవిటి కంటికది?" అంది చిన్నక్క.

"అదెప్పణ్ణించి?" అని అడిగింది పెద్దక్క.

"పెళ్ళవక మేం చస్తూంటే నీకు ప్రేమ కలాపాలొహటా?" అని విస్తుపోయింది చిన్నక్క.

ఏ కారణం చేతనోగాని పెద్చెల్లి కళ్ళంట నీరు పెట్టేసుకుంది. "కమల్ది మంచి కంఠం. అన్నయ్య వినాలని పాడుతూంది." అంది చిన్చెల్లి. "మీ అన్నయ్య అంత బావుంటాడు కదా! సినీమాలకి వెళ్ళిపోకూడదా! అంది కమల మొన్న నాతో!" అనే పిడుగువంటి న్యూస్పీస్ వదిలింది ఆఖరి చెల్లి.

దాంతో గొడవ మరీ పెద్దదయింది. ఇంట్లో వుండే నిరాశానిస్పృహో అంతాకూడా పెనుబొబ్బల్తో బైటకొచ్చింది. అయిదుగురక్కచెల్లెళ్ళూ గూడా చాలా బెదిరిపోయేరు. సూరీ కమలా కలిసి తమని తన్ని తగిలేసినట్టుగానూ, ఆకల్తో మలమల మాడిపోతూ దిక్కూదివాణం లేకుండా తమంతా చచ్చిపోతూన్నట్టుగానూ ఊహించేసుకొని వాళ్ళంతా వెక్కివెక్కి ఏడ్చేరు. తమ సోదరుణ్ని 'పాటలు పాడి వలలో వేసేసుకున్న' కమల్ని చంపేదాం అన్నంత కోపం వచ్చింది వాళ్ళకి. వాళ్ళా రాత్రి మొదట కోపం కోపంగా ఏడ్చేరు. తరువాత జాలి జాలిగా ఏడ్చేరు.

'ఎందుకమ్మా అలా ఏడుస్తున్నారు?' అని నీరసమైన కంఠంతో అడిగింది వాళ్ళమ్మ.

'ప్రేమ ప్రేమ! మన పీకలమీదికి ప్రేమొచ్చి పడింది' అంది పెద్దక్క.

పెద్దక్కకి తన వర్తమాన జీవితం అంతా ఆ గదిలా అసహ్యంగానూ తన భవిష్యత్తంతా తమ్ముడి ప్రేమలా గుడ్డిగానూ తోచింది. రేప్పొద్దున్న ఆ రెండో పెళ్ళివాడే కాదు ఏ పదో పెళ్ళివాడొచ్చినా సరే ఏ బైరాగివాడొచ్చినా సరే పెళ్ళాడేస్తాననే భయంకరమైన నిశ్చయానికి ఆమె ఆ రాత్రి వచ్చింది. ఆమె పళ్ళు కొరికింది. జుట్టు పీక్కుంది.

ప్రేమించడం చాలా మంచిదంటారు. అది తనకి మాత్రం ఇంట్లో అంత ఏడుపెందుకు తెచ్చిపెట్టిందో సూరిబాబుకి అర్థం కాలేదు. ఆ ఏడుపులు విని అతను చాలా చిరాకు పడ్డాడు. కాని, పాపం, తలగడా

పట్టుకొని నడవలోకి పోయేక ౬
మర్చిపోయేడు. అతని మనసు
సంబరాల్లోని సుఖం ఇబ్బుజాళ్ళ
తెలుసుకోలేకపోయేడు. కమల్నే
కమలతో పెళ్ళినే కోరింది. అ
కాదు. కాని ఆ చూపుతో అతన
చూసి తన నెత్తిమీది బరువుని చ
ఆ బరువు అవతలవాళ్ళకి కని
ఆలోచన అతని మెదళ్ళకి రాక
సులభంగా ఆనందపరవశులై
నవే విషయం తెలియని అజ్ఞాని

అతను మొన్నమొన్నటిదా
పాడుతుందనే అనుకున్నాడుగాని
కమక్కోలేకపోయేడు. కొన్ని
ఆమె అతని కంటికి అంద
ప్రారంభించింది. ఓ రోజున ప
నూతిదగ్గర ఆమె నీళ్ళు తో
'అహాయ్! ఇవాళ బావుందే కమ
అతను. ఆమె అతణ్ని చూసో
వెలిగింది. ఆ తరువాత ఆమెల
తేమేటో అతనికి కనిపించసాగేం.
లేడు. కాని నోరు బాగానే వుంది
అంత బాగులేకపోలేదు. కళ్లు క
జుట్టు పొరవుగా వుంది. మని
కొంచెం వళ్ళు చేసినట్టుంది. అ
చాయకి కొంచెం మెరుపొచ్చింది.

ఈమధ్య తనకి వినిపి
సన్నగా పాడుతోంది కమల.
వుంది పొగసంతాను. ఆ కంఠం
పలుకుతుంది. అవును కమలా
వుంది. కమలా నువ్వు నవ్వితే ఎ
కమలా కమలా నీ కంఠంలో వీణ

కమలకి ఇరవయ్యేళ్ళొ
వీణలు కోయిల్లు కిన్నెర్లు ఏం
అదృష్టం పలకలేదు. ఆమెతల్లి పి
తండ్రి మరోపెళ్ళి చేసుకున్నా
సంబంధంవల్ల అతనికి అయిదు
కమలకి ఆ సవితల్లి పెళ్ళి కానివ్వ
మంచే ఎస్సెల్సీకి మించి చదవ
లేకపోయింది. కొన్నాళ్ళపాటు ఇ
న్నాక ఆ వూళ్ళోనే ఓ దుంపలబళ్
చేరింది. ఆర్నెల్లపాటు పంచాయ
లమ్మ పని చేసేసరికి కమలకి
లెన్నెన్నో తెలిసొచ్చేయి. ప్రె
పెళ్ళిభోజనంలా కాకపోయినా క
కాఫీపాటైనా జీవితంలో సౌఖ్యం
నపించిందామెకి. అభిమానంగ
పాటి భోజనం, ఓ ఇద్దరు పిల్లలు
అవుంటే చాలనుకొందామె. అ
విలవిల్లాడిపోయింది. అదైనా త
నని దిగుల్తో, బెంగతో ఆమెకి ఒక
మటలు పోసేసేవి. ఆమెకి వెక్కి
లనుండేది. ఆ విధంగా తను ఏ

ఏడుపుల్ని అతను
సుఖాన్ని కోరింది.
దక్కదని అతను
'రిన అతని మనసు
ని చూపు గుడ్డిది
కమలని మాత్రం
సుకోలేకపోయేడు.
ంచి తీరుతుందనే
ఏ. అజ్ఞానులు అతి
'తారట. అజ్ఞాని
ూరిబాబు.

కమల బాగా
ఆమెలోని అందం
ునాలయి మాత్రం
గా కనిపించడం
బ పదిగంటలకి
సతుండగా చూసి
!' అనుకున్నాడు
ాడకో మెరుపులా
ఇంకొన్ని బాగు
. ముక్కు బావు
ముక్కు కూడా
ూ పరవాలేదు.
ఆ మధ్యకంటె
మచేతనే కాబోలు

ంచేలా చిన్నగా
ఆమె కంఠంలో
ో సరస్వతీ వీణ
నీ పాట వినాలని
తో బావుంటావు.
పలుకుతుందిస్మా!
ున్నా కంఠంలో
లికినా ఆమెకి
చ్చింది. అందుచేత
డు. ఆ రెండో
రు పిల్లలున్నారు.
ప. చదువుకుందా
ానికి అవకాశం
టిదగ్గర కూర్చు
ఆమె టీచరుగా
స్కూల్లో పంతు
వితంలోని కష్టా
సిడెంటుగారింట్లో
ొసం అరకప్పు
రుకుతే బావుండు
భర్తా, ఏదో ఆ
ఓ చిన్న కొంపా
సుక్కోసం ఆమె
కి దొరకదేమో
ప్పుడు ముచ్చె
వెక్కి ఏడవా
వనైనా ఏడవక

పోతే పిచ్చెక్కిపోతానేమోనని ఆమె భయపడేది. తరచు ఆమె గొంతెత్తి పాడుకొంటూ ఉండేది. అలా పాడుకుంటే ఆమెకి కొంత సుఖంగా ఉన్నట్టుండేది. ఆ పాటలో ఆమె బెంగా, బాధా కలసిపోయి గాల్లో తేలిపోయేది. ఆమె కంఠం చాలా చక్కగా ఉంటుంది. ఆమె ఎంతో చక్కగా పాడుతుంది. కాని ఆమె ఎంత శ్రావ్యంగా, ఎంత ఇంపుగా, ఎంత కమ్మగా పాడినప్పటికి ఆపాట ఎవరో అమాయకురాలు ఏ గుహలోంచో, ఏ జెయిల్లోంచో, ఏ కాళీ ఇంట్లోంచో చేసే ఆర్తనాదంలా ఉంటుంది. విన్నవాళ్ళు కట్టుబడిపోయి నిలబడిపోతారు. రక్తంతో

ముడిసిపోయింది.

మరో వారం పోయాక ఓరోజురాత్రి వెన్నెల్లో కొబ్బరిచెట్ల నీడలో చల్లగాలిలో కమలని దగ్గరగా తీసుకున్నాడు సూరిబాబు.

"పెళ్ళి చేసుకున్నాక" అంది కమల.

"ఎప్పుడు?" అని అడిగేడు సూరిబాబు.

"నువ్వు చెప్పాలి" అంది కమల.

"మీ నాన్న ఒప్పుకుంటాడా?"

"మీ అక్కలొప్పుకుంటారా?"

"అదే భయంగా ఉంది."

"అయిదెకరాలూ వాళ్ళకొదిలి! ...



దీపం వెలిగించినట్లుగా ఆమె పాటలో అదొక విధమైన భయంకరమైన మాధుర్యం ఉంది.

బాధ పడినప్పుడల్లా పాట పాడుకుం దేకానీ పక్కింటివైపు చూసింది కాదు కమల. చూసినప్పటికీ కూడా సూరిబాబులో తన ఉజ్వల భవిష్యత్తు చూడలేకపోయిందామె. కాని ఆమె మనసు లతలా పాకి పాకి ఓ రోజున సూరిబాబుని చుట్టుకొంది. ఎలాచుట్టుకొందో ఆమెకే తెలీదు. ఎందుకు చుట్టుకొందో అంతకంటె తెలీదు కాని, కుంగిపోయే ఆమె మనసుదాన్తో కొంతగా అయినా పైకి లేచింది. దీపం వెలిగినట్టుగా ఆమె ప్రకాశించి సూరిబాబుని తన కాంతిలో చూసుకు

ఎక్కడో అక్కడ ఎలాగైనా ఉండొచ్చు." అంది కమల. వెన్నెల్లో ఆమె దగ్గర మంచి గంధం వాసన వేసింది.

ఆరాత్రి ఇద్దరి మనసులు కూడా ఎంతో హాయిగా ఉన్నప్పటికీ తమ జీవితాల్లో ఎక్కడో ఏదో పెద్ద విడని చిక్కు, ఇద్దరిమధ్యా ఏదో పెద్ద అందని అగాధం ఉందేమో అన్నట్టుగా ఇద్దరూ బెంగ పెట్టుకున్నారు. వెన్నెలరాత్రి బాగానే ఉంది కాని దూరాన కొండవెనక కారుమబ్బు లున్నాయేమోనని వాళ్ళు ఎందుకోగాని భయపడ్డారు. ఆరాత్రి వాళ్ళిద్దరూ నవ్వుకొంటూ నిద్రపోకుండా ఉండటానికి బదు




**కళ్ళంట నీళ్ళు పెట్టుకు పెట్టుకు ని(ద్ర)పోయారు.**

అంతలో, కొండవెనక కారుమ(బ్బు)లు **తర్లి** పైకి వచ్చినట్టు, సూరిబాబుకి వరుస(గా) **ఏవేవో** విషమ సమస్యలొచ్చి పడ్డాయి. అతని జబ్బుతల్లికి ఓ సన్యాసి సోదరుడున్నాడు. అతనో (రో)జున తన చెల్లెల్ని చూడ్డానికొచ్చి మర్నాడు పక్షవాతంతో పడిపోయేడు. అతనికి 'నా' అన్నవాళ్ళు (మ)రెవరూలేరు. సన్యాసిగా దేశాలన్నీ తిరిగి తిరిగి (చ)ఖర్ని సూరి **బాబింటికి వచ్చి ఆ విధంగా మంచం పట్టేసేడు. తనెందుకు పుట్టేడో, తనెందుకు సన్యసించేడో, తనకి** ఎందుకు పక్షవాతం వచ్చిందో ఆ (మా)నవుడికి ఏ సంగతీకూడా తెలీదు. అతనావిధంగా తన పీకల మీదికెందుకొచ్చి పడ్డాడో సూరిబాబుకి తెలీదు.

ఇంతలో పెద్దక్కకి పెద్ద షాక్ తగిలింది. బిలాస్‌పూర్ నుంచో పెళ్ళివాడు చూడ్డానికి వస్తానన్న ప్రకారము వచ్చేడు, చూసేడు, పిల్ల నచ్చేడు. అంతా బావుంది. పెద్దక్కకి ఇదిగో పెళ్ళయిపోతుందంటే అయిపోతుందనుకున్నారు. పెద్దక్కకి పెద్ద సంతృప్తి కలక్కపోయినా ఆ రాత్రి కొంత నిర్భావిగా పడుకుంది. కాని అంతలో ఆ (కొం)డోపెళ్ళివాడికి కట్నంతోపాటు పిల్లనిస్తామని ఎవరో ముందుకొచ్చేరు. అతను ఆయింతా ఓ వె(ు)నవ్వు నవ్వి సంబంధం చేసేసుకున్నాడు. పీటలమీద కూర్చున్న పెళ్ళికొడుకు చచ్చిపోయినట్టనిపించింది పెద్దక్కకి. ఆమె మనసు కుమిలిపోయింది. గుండె చెక్కలై పోయింది. మతి చెల్లాచెదరై పోయింది.

సూరిబాబుకి జీవితం చాలా గా(ఢ)గా వుంది.

"ఏంచెయ్యడం కమలా?" అన్నాడు సూరిబాబు. భగవంతుణ్ణికూడా సవినయంగా ఎన్నోసార్లు అలానే అడిగేడతను.

తను ఏం చెయ్యాలమో కమల నిశ్చయం చేసేసుకుంది. ఆ నిశ్చయానికి రావడం ఆమెకి చాలా కష్టం అనిపించింది. ఆమె అందుగు(ర)ించి చాలా యాతన అనుభవించింది. కాని తను (అ)రోలా చేస్తే సూరిబాబు జీవితం అంతా పాడవుతుందనే ఆమె అభిప్రాయపడింది. తన జీవితంకూడా పాడవొచ్చు. కాని అది వేరే సంగతి. నా జీవితం ఎలా అయినా ఫరవాలేదు. 'నావల్ల అతని జీవితంమాత్రం పాడవకూడదు' అని తన నిశ్చయాన్ని సమర్థించుకుంది కమల.

'కమలా, ఏం చెయ్యడం కమలా?'అని అడిగేడు సూరిబాబు.




కొబ్బరిచెట్లకింద, ఆకుల చాటున వెన్నెల వెలుగు నీడల్లో నిల్చున్న కమలకి కళ్లు చెమ్మగిల్లేయి. ఆమెకి ఆ సమయంలో సూరిబాబుయెడల విపరీతమైన జాలి కలిగింది.

'నీ అన్ని బాధలకీ తోడు నా బాధా, నా బరువూ కూడా నీ నెత్తిని ఎందుకు పెట్టుకుంటావు సూర్యం? ఒద్దుఒద్దు! నా బాధ నీకొద్దు!' అని ఆమె బెక్కుతూ బెక్కుతూ చాలా స్పష్టంగా చెప్పింది.

సూరిబాబుకి కొబ్బరిచెట్లు కూలిపోయినట్టుగా, చంద్రుడు బద్దలైపోయినట్టుగా, రవ్వలన్నీ కూడా ఆరిపోయినట్టుగా అనిపించింది.

'ఫరవాలేదు కమలా! భయపడకు కమలా! నువ్వు నాకేం పెద్ద బాధకాదు. ఇన్ని బరువుల్లో నువ్వో బరువ్వి. నువ్వు నాకో బరువు కాదు కమలా! నువ్వు నా వెలుగువి, నా వెన్నెలవి, నా సౌఖ్యానివి నిన్ను నేను సుఖపెట్టగలను. మరేం భయపడకు కమలా!' అంటూ కమల్ని కావలించుకుని కళ్ళంట నీళ్లు పెట్టుకున్నాడు సూరిబాబు. వెళ్ళిపోయే దినకరుణ్ణి వెళ్ళిపోవద్దు వద్దని కమలాలు ప్రార్థించినట్టుగా ఆమెనతను దీనాతిదీనంగా ప్రార్థించేడు. తన మనసుని అతనికి అర్పించగలిగీ తన జీవితం మాత్రం అర్పించజాలకపోయినందుకు కమల కూడా కళ్ళనీళ్ళు పెట్టుకుంది. ఆమెకి తనాక్షణంలో చచ్చిపోతే బావుండుననిపించింది.

కమలకి ఆ క్షణం గడిచిపోయింది. ఆ రాత్రి కూడా గడిచిపోయింది. ఆ తరువాత ఆమె చనిపోలేదుగాని, ఆ ఊర్నించి మాత్రం వెళ్ళిపోయింది. అదృష్టం ఏ రూపంలో వస్తుందో చెప్పలేం అంటారు. కమలకది రాఘవరావు రూపంలో వచ్చి ముత్యాలపల్లకి ఎక్కించింది.

దొరక్కుండా ఎన్నాళ్ళో దాగుడుమూతలాడిన భాగ్యదేవత చివరికి సెల్యులాయిడ్ రూపంలో వచ్చి వరించింది రాఘవరావుని. అతను ఆస్తులన్నీ అమ్ముకొని చిన్నప్పుడు చాలా బేవార్సుగా తిరిగేడు. మరికొన్నాళ్ళు నాటకాలాడిస్తూ తిరిగేడు. కొన్నాళ్ళు ఓ కార్నివాల్ నడిపించేడు. కొన్నాళ్ళు టూరింగ్




సినిమా పట్టుకు ఊరూరూ తిరిగేడు. ఆ తరువాత మరికొన్నాళ్ళకి ఫిల్మ్ ప్రొడ్యూసర్‌గా మారేడు. ఇప్పుడతనికి నలభై అయిదేళ్ళు దాటేయి. అతనికి పెళ్ళీ సంసారం ఏమీ లేదు. తెరమీద రంగుల జీవితం చూపించడంలో తెరవెనుక జీవితపు రంగంతా అతను చూసేసేడు. నలభై అయిదేళ్ళ జీవితంలో ఎన్నో అవతారాలెత్తి ఎంతో జీవితం చూడ్డంతో అతనికి మానవుల మంచితనం మీద నమ్మకం పూర్తిగా పోయింది. అతనికి డబ్బు వొచ్చింది, పేరొచ్చింది. కావలసిన సౌఖ్యాలన్నీ ఆ రెండింటితో అతనికి రానేవచ్చేయి. తనకి జీవితంలో మరింకేం కావాలో తెలియడంలేదు. కాని, ఏదో అసంతృప్తిమాత్రం అతన్లో మిగిలిపోయింది. సందేశ రసగుల్లా తినితిని నాలిక్కి రుచిపోయి, అట్టూ అవకాయల రుచి కావాలని తెలియనివాళ్ళ




ఉన్నాడతను.

కమలని అతను ఓ పెళ్ళిలో ఆమె పాడుతూండగా చూసేడు. అది ఎక్క ఏదో స్టేషన్లో దిగి ఏదో మారుమూలకి పోవలసి ఊరు. బంగారు కమలాలు అక్కడ వుండొచ్చునని అతను ఊహించలేదు. కాని, అతనికి సిటీఅంటే వి గుపుట్టి మార్పుకోసం ఆ పల్లెటూరికి కార్లో క్కడూ బయల్దేరేడు. అక్కడ తన చిన్ననాటి స్నే హితుడు తనకి చాలా మర్యాదలు చేసేడు. బం్రోు ఇంటికి బాబుగారొచ్చినట్టుగా ఆ స్నేహితుడు రాఘవరావు రాకకి చాలా హడావిడై పోయేడు. ఎన్నడూ లేనిది రాఘవరావుకి లా మొహమాటం వేసింది. కారుని చూచి పల్లెటూ ఎద్దులు బెదిరినట్టు పెళ్ళివారంతా మొదట అతణ్ని చూచి బెదిరేరు. అతనెవరో తెలుసుకున్నాక తుమ్మెదవైపు కమలాలు చూచినట్టుగా అతణ్ని చూడ్డ ప్రారంభించేరు. రెండు రకాల చూపులూ కూ రాఘవరావుకి మొదట కొంత సేపు చిరాకు కలిగించేయి. కాని, వాళ్ళ ఆప్యాయత చూచి అతనికి వ్వొచ్చింది. మానవుల్లో ఇంకా అమాయకులూ, వెర్రివాళ్ళూ ఉన్నారుకదా అనిపించిందతనికి. అంద గురించి అతనికి చాలా నవ్వొచ్చింది. గొప్పతనానికి తను అలవాటు పడిపోయున్నాడు. దాన్ని వాళ్ళం కొత్తగా, వింతగా, ముచ్చటగ్గా చూడ్డంతో ళ్ళయెడల అతనికి అభిమానం కలిగింది.

అంతలో అతనామె పాట విన్నాడు.

సాయంకాలం అయింది. దోసెడు పెళ్ళివారింట్లో పల్లెటూరి బాజాలు రావణ్ణాగోల పెట్టేస్తున్నాయి. ధూ పట్టిన పిల్లలు ధూళిపట్టిన కొత్త కారు చుట్టూ తిరిగి కాకిగోల చేస్తున్నారు. మధ్యాహ్నపు పులివి స్తరాకు కోసం కుక్కలూ, పందులూ వీధిలో ఇంకా కొట్టు ంటూనే వున్నాయి. రాఘవరావుకి అంతగా చూ కొంతగా మొహం మొత్తింది. వీధి వైపు నడవలో తనకోసం రిజర్వుచేసిన వాలు కుర్చీలో కూర్చున్నాడతను. పక్కనే వున్న బాజాల వాళ్ళు అతని మెప్పుకోసం మరీ గట్టిగా వాయించడం మొదలెట్టేరు.

అంతలో ఎవరో బాజా లాపమన్నారు. అవి అయిష్టంగా గినా, అగేయి. బాజాల చప్పుడు ఆగ్గానే పిల్లల తాము గోలచేస్తున్నామని తెలుసుకొని కొంత తగ్గేరు. లోపల ఆడవాళ్ళ కలకలం సద్దుమణిగింది. ంఠం సవరించుకుని, పెళ్ళి పందిట్లో నిల్చొని, కమల పాడ్డం ప్రారంభించింది.

ఆ పాట వినీవినగానే ఏదో సంచలనం బయల్దేరింది. అనుకోనిచోట బంగారు గని కనిపెట్టినవాళ్ళా అతను అలజడి చెందిపోయేడు, ఆరాటపడిపోయేడు. ఈ కంఠంలో లక్షలున్నాయ్ లక్షలున్నాయ్! నిపించిందతనికి. నడవలో కూర్చున్న వాడు వెంటనే లేచి వాకిట్లో పెళ్ళిపందిట్లోకి నడిచేడు.

బతుకులోని బాధంతా కూర్చి పాటగా పాడుతూన్న కమలని అక్కడ ఆ సమయంలో గ్యాస్ లైట్ వెలుగులో చూసేసరికి రాఘవరావుకి తన జీవితంలోని లోటేమిటో తెలిసొచ్చింది. ఓ చక్కని అనుకూలమైన భార్య, ఓ ఇద్దరు పిల్లలు, కాటేజ్ వంటి ఓ చక్కని ఇల్లు-ప్రశాంతగా హాయిగా సంసారము! అంతే తనక్కావలసింది. రాఘవరావు వెంటనే చిరునవ్వు నవ్వేడు. ఘాయపూలు చూసి చూసి విసుగెత్తిపోయిన వారికి మల్లెపూల తోట కనిపించినట్టనిపించిందతనికి.

తన చిన్ననాటి స్నేహితుణ్ని పిల్చి, "ఎవరా పిల్ల ?" అని అడిగేడు రాఘవరావు.

"నా వేలు విడిచిన మేనగోడలే!" అన్నాడతను.

"పెళ్ళయిందా ?"

"సంబంధాలు వెతుకుతున్నాం."

జీవితంలో తనకి కావలసిన వస్తువులింకా వున్నందుకూ, అవి తనకి అందుబాటులో ఉన్నందుకూ, భగవంతుడికి నమస్కరించి నిట్టూర్చేడు రాఘవరావు.

ఆ తర్వాత వర్షాలు కురిసేయి, వెన్నెల్లు పండాయి, మావిళ్ళు చిగిర్చేయి, వసంతాలు విరిసేయి, ఎండలెన్నో కాసేయి, తిరిగి వర్షాలు కురిసేయి, కాలెండర్లు మారేయి, పదేళ్ళు జరిగేయి.

పదేళ్ళనాడు ఒకరోజు సాయంకాలం సూరిబాబు ఇంటిపక్క, ఇంటిముందు ఓ కొత్తకారు ఆగింది. వీథిలో పిల్లలంతా కారుచుట్టూ మూగేరు. కార్లోంచి నెమ్మదిగా భారీగా పైకి దిగింది కమల. పెళ్ళయేక తిరిగి ఇదే రావడం ఆపూరికామె. తన సవితి చెల్లెలికొడుకు బారసాల గురించి వచ్చింది. పదేళ్ళలో ఒక్కసారైనా పుట్టింటికి రాకపోవడానికి ఏం కారణాలున్నాయో తెలీదు. కాని, సూరిబాబుకి కనిపించకుండా ఉండాలనేది ఆకారణాల్లో ఒకటంటే ఆమె చాలా నొచ్చుకుంటుంది.

కమలకి జీవితంలో కావలసినవన్నీ వచ్చేయి. అభిమానంతో చూసుకొనే భర్తొచ్చేడు. కళకళ్ళాడుతూ ఇద్దరు పిల్లలొచ్చారు. తన కంఠానికి తనేన్నడూ ఊహించనంత డబ్బొచ్చింది. భర్త రాఘవరావుని ఆమె దైవ సమానంగా చూసుకొంటుంది. ఆమె జీవితం వాడని కమలంలా కళకళ్ళాడుతూ వుంది. కాని, ఆమెలో ఏదోకించ, ఏదో బాధ సూరిబాబు కారణంగా మిగిలిపోయింది. ఆ బాధ ఆమెకి ఒకవిధమైన అందం ఇచ్చింది. ఆమెలో మంచి ట్రాజిక్ బ్యూటీ ఉందంటారు కవులు. బాధేదో మిగిలి పోవడంతో ఆమె కంఠంలో మాధుర్యం కూడా తరిగిపోకుండా మిగిలింది. అందువల్లనే ఆమె పాటల రేటుకూడా తరక్కుండా నిల్చింది.

కారు దిగి చుట్టూ ఓసారి చూసిన కమల కంటికి ఓ అస్థిపంజరంవంటి వ్యక్తెవరో ఆమెని వింతగా చూస్తూ ఎదురొచ్చేడు. అతణ్ని చూడగానే కమల గుండెలు వడి వడిగా కొట్టుకున్నాయి. ఆ

---

● మొదటిసారి మద్రాసు కుతున్న ఒకాయన తోటి ప్రయాణికుణ్ని ప్రశ్నలతో వేధించేస్తున్నాడు. చివరికి "ఈ రైలు సెంట్రల్ షన్‌లో ఆగుతుందని ఖీకుగట్టిగా తెలుసా?" అని డిగాడు.

రెండో అసామి పళ్ళు, గుప్పిళ్ళు బిగపట్టి "అయ్యా! ఆక్కపోతే ఈ రైలూ, ంట్రల్ స్టేషన్ రెండూ ధ్వంసమైపోతాయి. మాట నమ్మండి" అన్నాడు.

● "ఏమోయ్, అప్పుడే జుట్టం నెరిసిపోతూంది నీకు?"

"బెంగమూలంగా"

"బెంగ దేనికి?"

"జుట్టు నెరుస్తోందని"

● మద్యప్రదేశ్ రాజధానిలో బార్‌లో బీర్ సేవిస్తున్న బోర్,

"గెలీలియోగారు మహానుభావయ్యా",

"ఏం?"

"భూమి తిరుగుతుందని మొదట పెట్టింది ఆయనేగా!"

● మేష్టారు : "ఏమోయ్ రామూ! ఎప్పుడూ అలా కూచుంటావ్, స్నేహితు ఎవరూ లేరా నీకు ?"

రాము : "ఒకడున్నాడుగానండీ వాడికి నాకు పడదండి!"

రూపంచూసి ఆమెకి విపరీతంగా
"ఎవరు? సూరిబాబా!"
"నేను కాదమ్మా!
న్నాడు సూరిబాబు" అంటూ ఆ
అరుగుమీద కూర్చున్నవాణ్ని చ
ఆ సాయంకాలం ఏడ
చూడ్డానికి వచ్చేడు సూరిబాబు.
బాలా ఏడుపొచ్చింది కమలకి.
అంతకంటె ఏంచెయ్యాలో ఆమెకి
కేదైనా ఉద్యోగం ఇప్పిద్దామని
కాని, రాఘవరావుకెలా తెలిసిం
బాబుల వృత్తాంతం అతనికి సూ
కమల కనిపెట్టింది. రాఘవరా
నవ్వుతో అణిచేసుకున్నాడేకాని
లేదనికూడా ఆమె కనిపెట్టి
ఉద్యోగం ఇప్పించి తర్వాతో ఆ
శేకెత్తించి తన సంసారం పాడు
కనిపించలేదు కమలకి. పోనీ,
పంపిద్దాం అంటే పీటచిక్కింది
కాని అతనికి దబ్బిచ్చినప్పటికీ
తుంటాడా? అతనికి చాలా పౌ
ఒకవేళ, తప్పిబారి ఆ దబ్బా అ
అంటే ఆ విషయం ఎలానూ
అందరికీ తెలుస్తుంది. భర్తదా
దాన్తో పండువంటి సంసారం ఎ
అందుచేతనే ఏం చెయ్య
ఆరక బాధపడుతూ ఉంటుంది.
హాయిగా ఆపీగా, ఏకాకలా, ఉ
సుఖంగా ఉండాలన్పెప్పి భగవ
రోజూ ప్రార్థిస్తూ ఉంటుంది.
దుకు ఒక్కొక్కప్పుడు ఆమె
అత్యంత మంచిగా ఉంటకుండా
చెడ్డపనైనా చేసి బావుపడక పి
మీద ఆమెకి కోపం వస్తూం
ఆమెకి ఏడుపొస్తూంటుంది.
ఆ సాయంకాలం ఏకుగ
బాబూ! బావున్నావా?" అ
కమల,
తనకి వేసిన కుర్చీమీద
దేతిమీద చెయ్యివేసి తం ది
సూరిబాబు. పదేళ్ళ జీవితం అత
చేసింది. పదేళ్ళ వరిగెట్టి మ
వాడు నిల్చొంపొచ్చినట్టుగా
అతనేదో చెప్పబోయేడు.
"అవును కమలా!
కమలా! నేను సుఖపత్నేను, ఒ
పెద్దగా వున్నా బావుపడుదునే
నేను చెడ్డగా ఉండలేకపోయేను
కమలా, నన్ను చేసుకుంటే న
సర్వనాశనం అయిపోయుందున
వెలుగుండగా మేలుకొన్నావు.
నీలాటి అమాయకురాలి బతుకు

భయం వేసింది.
అతుగో అక్కడు
ఆసామీ పక్కింటి
పించేడు.
ంటలకి కమలన్ని
తన్ని పరిస్థితిచూస్తి
ని, అతనిగురించి
తోచలేదు. అతన్ని
గడ అనుకొంది.
, కమలా సూరి
వాదాగా తెలిసినట్టు
తన అనుమానాన్ని
ర్తిగా చెరిపేసుకో
ది. సూరిబాబుకి
అనుమానం తిరిగి
సుకోడంలో అర్థం
రిబాబుకి డబ్బు
కాదు. పీలు చేస్తు
సూరిబాబు పుచ్చు
షం. పుచ్చుకోడు.
పుచ్చుకున్నాడు
దాగదు. ఎలానూ
ఎలానూ వెళ్తుంది.
నూ పాడవుతుంది.
నికి కాళ్ళు చేతులు
కాని, సూరిబాబు
ందులూ లేకుండా
తుణ్ణి ఆమె ప్రతి
తనలా ఉండనం
రాకు పడుతుంది.
తెగింపుగా ఏదైనా
ఖనందుకు అతని
ంది. అంతలోనే
ంచీకట్లో "సూరి
జాలిగా అడిగింది
గార్చోకుండా కుర్చీ
ముకు నిల్చున్నాడు
ఉక్కిరి బిక్కిరి
క పడుకోవాల్సిన
న్నాడతడు.
వ్వన్నది నిజమే
న్ని సుఖపెట్టలేను,
? కాని కమలా,
కమలా! ఔను
వ్వకూడా నాలానే
కమలా! కమలా,
మంచిపని చేశావు.
నేను పాడుచెయ్య

కుండా నన్ను రక్షించేవు కమలా! అవును కమలా, నువ్వు చేసింది రైటే కమలా! నువ్వు అనుకున్నట్టే అంతా అయింది కూడా. కమలా, నా పరిస్థితి ఎలా వుందో చూసేవు కదా! మరింక బావున్నానా అంటే ఏం చెప్పేది కమలా? జీవితం నన్ను చాలా అన్యాయం చేసింది. కమలా! 'జబ్బు వాళ్ళ బతుక్కి సంసారాలుండవు కమలా, నువ్వు చెప్పింది, నువ్వు చేసింది అంతా రైటే కమలా!' అని చెబ్దాం అనుకున్నాడు సూరిబాబు. ఆ మాటలు పలకడానికి అతను తీవ్రమైన ప్రయత్నం చేసేడు. కాని అతని కంఠం విడవకుండా చెప్పజాలని బాధతో బిగుసుకుపోయింది. ఎంత కొట్టుకున్నా అతనికి మాటవచ్చింది కాదు. కమల కళ్ళల్లోకి చూసి ఏదో చెప్పబోయి తిరిగి తల దించుకుపోయేడతను.

◆ ◆ ◆

చిత్రంగా వుంటాయి. అమ్ముడుపోతాయి. బాధకి రుద్ధమైపోతాయి. చిత్రంగా చాలా చిత్రంగా వుంటాయి ఈ మానవకంఠాలు.

[విశాఖ రచయితల సంఘంవారు తమ సభ్యులందర్నీ 'ఓ పేదవాడూ, ఒక ధనికుడూ ఒకే స్త్రీని కాంక్షించుట' అనే ఇతివృత్తం తీసుకొని కథ రాయమన్నారు. అందుగురించి రాసిన కథ ఇది]. ◆◆◆


# స్వస్తిక్ యూరియా ఇచ్చే వరం
# సుఖ సంపదలిక రైతు పరం

అలలుగా తలలూచే పచ్చని పొలాలు.
సమృద్ధైన దిగుబడి - అన్నీ పచ్చని అనుభూతులు.
సాగుబడి భూములు అలాగే వున్నాయి.
దిగుబడి మాత్రం ద్విగుణీకృతం.
పొలాలకి చెమటోడ్చు కాయకష్టం చాలదు.
స్వస్తిక్ యూరియా వాడాలి. అదే సరైన పద్ధతి. అలాగే
పొందాలి ముందెన్నడూ లేని లాభాలు.

- మెరిసే తెల్లని గుండ్రని గుళికలు.
- నీటిలో పూర్తిగా కరుగుతుంది.
- పంటల పరిపూర్ణ పుష్టికి అధిక తమ నత్రజని.
- పూర్తిగా నత్రజని ఉపయుక్తం.
- ద్రవంతో క్రిమినాశిని గాని, కీటకనాశిని గాని కలిపి చల్లుకునే వీలు.
- దృఢమైన 50 కిలోల ప్యాకింగ్‌లో లభ్యం.

స్వస్తిక్
యూరియా
46% నత్రజనితో కూడినది



ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
6-2-30/సి.లకడి-కా-పూల్, హైదరాబాద్-500 004. (ఆం.ప్ర.)